జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 30, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

# చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29 ప్రజా జ్యోతి):** చైనీస్ మాంజా (నైలాన్,సింథటిక్ దారం) విక్రయం, నిల్వ తో పాటు వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించిందని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా హెచ్చరించారు. ఈ ప్రమాదకరమైన దారం పక్షులకు, పర్యావరణానికి, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని హెచ్చరించారు. జిల్లాలో ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తారని, నిషేధిత మాంజా విక్రయిస్తే సీజ్ చేసి, సంబంధిత విక్రేతలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పర్యావరణహితమైన కాటన్ దారాన్ని మాత్రమే వినియోగించాలని, ఎవరైనా రహస్యంగా చైనీస్ మాంజా విక్రయిస్తే వెంటనే పోలీసులకు లేదా డైల్ 100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.




### ముస్సిపల్ నుండి జిహెచ్ఎంసిగా మారగానే

# మంచినీటి కష్టాలు మొదలు

- రావిరాల గ్రామంలో మంచినీటికి కటకట
- రావిరాల గ్రామంలో కృష్ణ వాటర్ రాక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు
- మంచినీరు రాక ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారులు నాయకులు
- తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలి గ్రామ ప్రజలు



మహేశ్వరం,డిసెంబర్ 29,(ప్రజా జ్యోతి) తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారగానే మంచినీటి కష్టాలు మొదలయ్యాయి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో రావిరాల గ్రామంలో గత కొన్ని రోజులుగా కృష్ణ వాటర్ రెగ్యులర్గా రాకపోవడం వల్ల రావిరాల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు, నాయకులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో గత కొద్ది రోజులుగా కృష్ణ వాటర్ రావడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు5లో..

### పోలీసులు బిఆర్ఎస్ నాయకులను

# వేధిస్తున్నారు




**- ఎస్పీని కలిసిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**

**- కాంగ్రెస్ నాయకుల్లా వ్యవహరిస్తున్న పోలీసులకు భవిష్యత్తులో గుణపాఠం తప్పదు**

**- హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యేలు**

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి). జిల్లాలో టిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా ను వికారాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బృందం మంగళవారం కలిశారు. అనంతరం మీడియాతో మా ట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ కేసుల అంశాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్పీ సానుకూలంగా స్పం దిస్తూ ఎక్కడా తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామని, తప్పుగా వ్యవహరిం చి న వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మానాలని హెచ్చరించారు. వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నా య కులు

వివరాలు 6 లో..

# అధికారుల నిర్లక్ష్యం రాజీవ్ గాంధీ పార్క్ అస్తవ్యస్తం

**- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్ను బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కు అభివృద్ధి కొరకు రూ 6.50.000 ఆరు లక్షల 50 వేల రూపాయలతో మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తే అధికారుల పర్యవక్షణ లేక నాణ్యత లోపాలతో మరమ్మతులు నిర్వహించడం జరిగిందని



3లో..



### ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి చాంబరులో కలిసిన పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ శీతాకాల సమావేశం సందర్భంగా ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి ని వారి ఛాంబర్ లో శేరిలింగ ంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

4లో..

# మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల పట్టివేత ఇద్దరు అరెస్ట్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మియాపూర్ పోలీసులు ఇద్దరు మాదకద్రవ్యాల సరఫరాదారులను అరెస్ట్ చేసి 10.5 గ్రాముల ఎం డిఎంఏ స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మియాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఇద్దరు మాదకద్రవ్యాల సరఫరాదారులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10.5 గ్రాముల ఎండిఎంఏ ను స్వాధీనం చేసుకున్నారు. నమ్మకమైన సమాచారం ఆధారంగా, మియాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ఎండిఎంఏ డ్రగ్‌ను అమ్మకానికి ఉంచినట్లు సమాచారం అందడంతో మియాపూర్ పోలీసులు అక్కడికి చేరుకుని ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. విచారణలో వారు 27.12.2025 న ముంబయి నుంచి ఎండి ఎంఏ డ్రగ్‌ను తెచ్చి, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో విక్రయించి అక్రమ లాభాలు పొందాలని యోచించినట్లు వెల్లడైంది. ఈ మేరకు క్రైమ్ నెం. 1957/2025, సెక్షన్ 8(సి) ఆర్/డబ్లు 20(సి) ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి, మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ సరఫరా మూలాలు మరియు ఇతర సంబంధిత నెట్‌వర్క్‌లను గుర్తించేందుకు

**మరింత దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల వివరాలు:**

కేతావత్ రవి, తండ్రి, కె. మాన్యం, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: మేసన్, నివాసం,



మహారాష్ట్ర రాష్ట్రం. జెర్పుల రవి, తండ్రి: రాములు, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం, మహారాష్ట్ర రాష్ట్రం. ఈ అరెస్టులు మధాపూర్ జోన్ డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి. రిథిరాజ్, ఐపీఎస్ ప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మధాపూర్ జోన్, సైబరాబాద్. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

### - గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారము హుడా కాలనీ భారతి మహిళా మండలి అధ్వర్యములో సంతోషి మాత గుడి దగ్గర, దీప్తిశ్రీ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ... పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో విజయలక్ష్మి, రమ్య, విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు అనసూయ, కృష్ణకుమారి, రాధారాణి, స్వయంప్రభ, హేమలత ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, శాంతకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుగడ్డ తాండ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

### -ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం
### - గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా
### - నూతన గ్రామపంచాయతీ భవనం కోసం ఏర్పాటు కు కృషి చేస్తా
### - ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్

**మహేశ్వరం, డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం అని ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. ఉప్పుగడ్డ తండా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తోపాటు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు. గ్రామ ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎంతో కాలంగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న సొంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని మా గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని లేని వారు కూడా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం లక్ష్యం అన్నారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మా గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అలాగే



గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు సిసి రోడ్లు, డ్రైనేజ్, వాటర్, గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి డిసెంబరు29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన పూసలి రాములు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. సోమవారం తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా ఉప్పల ట్రస్ట్ ద్వారా రూ. 3వేల రూపాయలు అలాగే మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ రూ. 2వేల రూపాయలు ఆర్థిక సహాయంగా గ్రామ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుల మల్లేష్, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి మ, జైపాల్ రెడ్డి, వీరేష్, మాజీ ఉప సర్పంచ్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**తలకొండపల్లి డిసెంబరు29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మాదిరెడ్డి అంజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చేరుకుని అంజిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దుగ్గపురం అనితశ్రీను, దశరథరాం రెడ్డి, నరసింహ గౌడ్, రాజేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను సోమవారం ఆయన నివాసంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ భానుక మల్లికార్జున, మహంకాళి జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ బి. ఎన్. శ్రీనివాస్, వార్డు నెంబర్%–%2 బీజేపీ మాజీ అధ్యక్షులు మాదారపు అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలపై పరస్పర చర్చలు జరిగాయి. పార్టీని మరింత బలపర్చేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాల్సిన అవసరాన్ని నేతలు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాసేవలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుండాలని, నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పనిచేయాలని ఈటల రాజేందర్ సూచించారు.

# నందుపల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతా

- నందుపల్లి నుండి నాగారం వరకు రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తా
- గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తా
- నందుపల్లి గ్రామ స్మశాన వాటికలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- నందుపల్లి గ్రామ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా
- గ్రామంలో డ్రగ్స్ పై కఠినమైన చర్యలు
- నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ





**మహేశ్వరం, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి)** నందుపల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతా అని నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు. మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు. ఈ సందర్భంగా నందు పల్లి నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తాం గ్రామంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే నేను మా ఉపసర్పంచ్. వార్డ్ మెంబర్ అందరం కలిసి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలు పెళ్లికి పెళ్ళికొడుకు అయితే పుస్తెమెట్టలు. ఆడపిల్ల అయితే ఆర్థిక సాయం. స్మశాన వాటిక. గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్. నందు పల్లి నుండి నాగారం రోడ్డు వేయిస్తానని. ఎవరైనా గ్రామంలో చనిపోతే మా గ్రామ పంచాయతీ నుండి సహాయం చేస్తాం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. సమస్యలపై ప్రత్యేక అధికారులతో చర్చిస్తామని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటామని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమై నా లక్ష్యం అని సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు. ఉప సర్పంచ్ . ఎజాస్ . వార్డ్ మెంబర్స్ . సంతోష్. యాదమ్మ. మహేందర్. స్రవంతి. తదితరులు పాల్గొన్నారు

## నూతన డైరెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టిన నిర్మల క్రాంతి వెస్లీ ఐఏఎస్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్కు నూతనంగా డైరెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించిన నిర్మల క్రాంతి వెస్లీ ఐఏఎస్ మేడం ని కలిసిన పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు. డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ నగేష్ డిప్యూటీ డైరెక్టర్ నరసయ్య జెడి రేఖారాణి. భవాని. ఎస్ రాజా చంద్రశేఖర్, భాస్కర్, శ్రీధర్, ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్. డి శైలజ. వేమారెడ్డి. ఆర్ శ్రీనివాస్. తెలంగాణ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, తెలంగాణ గెస్ట్ ఆఫీసర్స్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ రావు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీజీవో ఎం. బి. కృష్ణ యాదవ్. సత్యనారాయణ సుధాకర్ రెడ్డి, భాష, రాజేశ్వర్ రెడ్డి బలమని, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ విజేత. మేడం ని కలిసి ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న కార్యక్రమాలను వివరించి ప్రభుత్వానికి ప్రజలకు విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపయోగపడే డిపార్ట్మెంట్ అని తెలియజేశారు మేడం గారు మాట్లాడుతూ సీఎం గారి మరియు మంత్రివర్యులు సూచనల మేరకు డిపార్ట్మెంటు ముందంజలో ఉంటదని తెలియజేశారు..

## అధికారుల నిర్లక్ష్యం రాజీవ్ గాంధీ పార్క్ అస్తవ్యస్తం

- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్‌ను బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కు అభివృద్ధి కొరకు రూ 6.50.000 ఆరు లక్షల 50 వేల రూపాయలతో మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తే అధికారుల పర్యవేక్షణ లేక నాణ్యత లోపాలతో మరమ్మతులు నిర్వహించడం జరిగిందని వెంటనే సంబంధిత అధికారులు పార్కును అన్ని విధాలుగా అభి వృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్క్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ఎం. కె గౌడ్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తప్పిపోయిన మహిళను ఆర్ జి ఐ ఏ లో గంటల్లోనే గుర్తించిన పోలీసులు




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీసులు ఆర్ జి ఐ ఏ అవుట్‌పోస్ట్ శనివారం ఫిర్యాదు అందిన కొన్ని గంటల్లోనే తప్పిపోయిన మహిళా ప్రయాణీకురాలిని త్వరగా కనిపెట్టింది, అంతర్జాతీయ విమానాశ్రయంలో సత్వర, ప్రజలపై దృష్టి సారించిన పోలీసింగ్‌కు దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఆర్ జి ఐ ఏ పోలీసుల ప్రకారం, వృత్తిరీత్యా వంట మనిషి, హైదరాబాద్‌లోని బోరబండ నివాసి అయిన నిమేష్ సర్కి అనే ఫిర్యాదుదారుడు తన భార్య అంజు ఛెత్రి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సిలిగురిలోని బాగ్డోగ్రా విమానాశ్రయం నుండి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణించారని నివేదించాడు. షెడ్యూల్ చేసిన తర్వాత కూడా ఆమెను సంప్రదించలేకపోవడంతో, ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడి ఉండటంతో, ఫిర్యాదుదారుడు విమానాశ్రయంలో విచారణ చేసి, ఆమె ఆచూకీని కనుగొనలేకపోయి, ఆర్ జి ఐ ఏ ఓపి పోలీస్ స్టేషన్‌లో తప్పిపోయిన వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించి, ఆర్ జి ఐ ఏ అవుట్‌పోస్ట్ సిబ్బంది వెంటనే ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, తప్పిపోయిన మహిళను కనుగొనడానికి కఠినమైన ప్రయత్నాలు చేశారు. ప్రయాణీకుల కదలికలను విశ్లేషించారు. సంబంధిత లాజిస్టికల్, సాంకేతిక ఇన్‌పుట్‌లను సేకరించారు. దర్యాప్తు సమయంలో, ఆ మహిళ వచ్చిన తర్వాత బుక్ చేసుకున్న క్యాబ్‌ను బృందం గుర్తించింది. క్యాబ్ డ్రైవర్‌ను సంప్రదించి, డ్రాప్ లొకేషన్ ఆధారంగా, పోలీసు బృందం ఆ ప్రాంతానికి వెళ్లి కీలకమైన ఆధారాలను సేకరించింది. ఈ ఆధారాల ఆధారంగా, కేసు నమోదు అయిన కొన్ని గంటల్లోనే పోలీసు బృందం తప్పిపోయిన మహిళను విజయవంతంగా గుర్తించి, ఆమెకు భద్రత కల్పించి, ఆమె కుటుంబానికి ఉపశమనం కలిగించింది. ఎస్ హెచ్ ఓ మొత్తం ఆర్ జి ఐ ఏ విమానాశ్రయ పోలీసు బృందం యొక్క వేగవంతమైన ప్రతిస్పందన, అంకితభావ ప్రయత్నాలకు ఫిర్యాదుదారుడు కృతజ్ఞతలు ప్రశంసలు వ్యక్తం చేశాడు. ఆర్ జి ఐ ఏ ఓపి పోలీసుల ప్రతిస్పందన ప్రజా-ఆధారిత విధానాన్ని ప్రతిబింబిస్తూ, ఇన్‌స్పెక్టర్ కనకయ్య సంపతి, సిబ్బంది వారి సమర్థవంతమైన, వృత్తి పరమైన సకాలంలో జోక్యం చేసుకున్నందుకు శంషాబాద్ డిసిపి రాజేష్ ప్రశంసించారు.

## మాదాపూర్ శిల్పారామంలో హస్తకళ సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి, మ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ సందర్భంగా ఏర్పాటుచేసిన హస్తకళ ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి ఆకట్టుకుంటున్నాయి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈనాటి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శివ స్వరూప్ వాయిలిన్ కచేరి, యుఎస్ విచ్చేసిన శ్వేతా రవిశంకర్ భరతనాట్య ప్రదర్శన, ఆర్తి శంకర్ కథక్ నృత్య ప్రదర్శన ఆలరించింది. సౌత్ జోనే కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన ఒరిస్సా నుండి విచ్చేసిన సంబల్పూరి నృత్య కళాకారులు శశాంక్ శర్మ బృంద ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

- ఎస్సీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంఎస్యుఐ నాయకులు గొల్ల జాన్. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20% ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని అన్నారు. రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు.

## ఎర్రపోచమ్మ ఆలయంలో అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి





**బోయిన్ పల్లి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, కాంటోన్మెంట్ పరిధిలోని చిన్న తుకట్ట, సంజీవయ్య నగర్ కాలనీ, న్యూ బోయిన్ పల్లి %-% వార్డు నెం. 1లో ఉన్న శ్రీ ఎర్ర పోచమ్మ ఆలయంలో రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్ రెడ్డి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది. అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10వేలు అందజేత



**తలకొండపల్లి డిసెంబరు29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దేవిశంకర్ నాయక్ యొక్క మాతృమూర్తి ఆదివారం సాయంత్రం పరమపదించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారికి తక్షణ సహాయంగా రూ. 10వేల రూపాయలు శంకర్ నాయక్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూత్కురి వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్‌లు ఎల్లమ్మ తిరుపతయ్య,శ్రీనివాస్ గౌడ్ వార్డు సభ్యుల ు చెన్నయ్య,జంగయ్య,ప్రమోద్,యలమంద రెడ్డి,ప్రతాప్ రెడ్డి,చంద్రయ్య, రాములు,రామచంద్రయ్య,జంగిలి,మల్లేష్,కుమార్,రబ్బానీ తదితరులు ఉన్నారు.

## 9వ వార్డులో డ్రైనేజీ సమస్య పరిష్కారం



**తలకొండపల్లి డిసెంబరు29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో 9వ వార్డులో గత రెండు సంవత్సరాల నుండి నెలకొన్న సమస్యలు ఎవ్వరూ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తలకొండపల్లి మండల కేంద్రంలో 9వ వార్డు సభ్యులుగా విజయం సాధించిన తిరుమని అనుష రవి గౌడ్ గెలిచిన కొన్ని రోజుల్లోనే డ్రైనేజీ మ్యాన్యువల్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసారు. ఈ సందర్భంగా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్‌టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్‌గా భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి

### - ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు సీనియర్ కౌన్సిల్‌గా కొనసాగింపు



**ఖైరతాబాద్,డిసెంబర్29(ప్రజాజ్యోతి) :** పన్ను చట్టాలలో అపార అనుభవం కలిగిన ప్రముఖ సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులయ్యారని మీడియా ముఖంగా జారీ చేసిన ఓ ప్రకటన ద్వారా ప్రతినిధులు తెలిపారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు సీనియర్ కౌన్సిల్ గా కొనసాగుతున్న ఆయనను విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెంచ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో 2026 జనవరి 21న బాధ్యతలు స్వీకరించాలని ఆయనకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి జ్యుడీషియల్ మెంబర్‌గా నియమితులవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్ పనితీరు మరింత బలోపేతం కానుంది. ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన పరిజ్ఞానం, పన్ను చట్టాలపై ఉన్న లోతైన అవగాహన రాష్ట్రంలోని జీఎస్టీ వివాదాలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి దోహదపడుతుందని బార్ అసోసియేషన్ సభ్యులు, భాగస్వాములు ధీమా వ్యక్తం చేశారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డికి ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రంగంలో దాదాపు నాలుగు దశాబ్దాల న్యాయపరమైన అనుభవం ఉంది. ఆయన 1987లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, అప్పటి నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులతో పాటు వివిధ చట్టబద్ధమైన ట్రిబ్యునళ్లలో నిరంతరం ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు. పన్ను చట్టాలపై ఆయనకు ఉన్న అపారమైన జ్ఞానం, సంక్లిష్టమైన కేసులలో ఆయన ప్రదర్శించే వాదనల ద్వారా మంచి గుర్తింపు పొందారన్నారు. ఆయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 1993 నుండి 2004 వరకు స్పెషల్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా విశేష సేవలు అందించారు. ఆ సమయంలో ప్రభుత్వం తరపున పలు కీలక కేసులలో ప్రాతినిధ్యం వహించారు. ఆయన వృత్తిపరమైన నైపుణ్యం, న్యాయ రంగానికి అందించిన సహకారాన్ని గుర్తించిన తెలంగాణ హైకోర్టు, 2022లో ఆయనను 'సీనియర్ కౌన్సిల్'గా నియమించిందన్నారు. ట్రిబ్యునల్ మెంబర్‌గా నియమితులు కాకముందు వరకు ఆయన సీనియర్ అడ్వకేట్‌గా, ముఖ్యంగా పన్ను వ్యవహారాలలో విజయవంతమైన ప్రాక్టీస్ కొనసాగించారన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి చాంబరులో కలిసిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ శీతాకాల సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి ఛాంబర్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో మర్యాదపూర్వకంగా కలిసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... కొత్త సంవత్సరం జనవరి మాసంలో మియాపూర్ చౌరస్తా పై ఓవర్ శంకుస్థాపన కార్యక్రమంను మీ చేతుల మీదుగా చేయాలని,శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం జరిగినది అని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగినది అని, త్వరలోనే మియాపూర్ చౌరస్తా పై ఓవర్ శంకుస్థాపన చేసుకొని ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ,నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడం జరిగినది అని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు, కొత్త ప్రతిపాదన పనుల కొరకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా ఇరిగేషన్ ఎస్ ఎన్ డి పి అధికారుల సమన్వయం లోపం వలన చెరువుల సుందరీకరణ పనులు ఆగిపోయాయి అని, నాలల విస్తరణ పనులలో జాప్యం నెలకొన్నది అని, గతంలో శంకుస్థాపన చేసిన నాల విస్తరణ పనులు 8 మీటర్ల వరకు కట్టారు అని, ఇప్పుడు 20 మీటర్లు, 40 మీటర్లు పొడిగించాలని అంటూ కాలయాపన చేస్తూ పనులు పూర్తి చేయడం లేదు అని,గతంలో శంకుస్థాపన చేసి అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని , అధికారుల సమన్వయం లోపం వలన నాలల విస్తరణ కు మంజూరి అయిన నిధులు మురిగిపోతున్నాయి అని ,ఇరిగేషన్, ఎస్ ఎన్ డి పి అధికారుల మధ్య సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి నాలల విస్తరణ పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పిఎసి చైర్మన్ గాంధీ కోరడం జరిగినది. పై అంశాల పై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగినది.

# తలకొండపల్లిలో జోరుగా ఇందిరమ్మ చీరల పంపిణీ



**తలకొండపల్లి డిసెంబరు29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం తలకొండపల్లి మండలంలో జోరుగా సాగుతుంది. మండలంలోని పడకల్ గ్రామంలో సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు సోమవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పడకల్ సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పెట్రోలియం పంపులు మంజూరు చేసి మహిళల అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు. మండలంలో వెంకట్రావు పేట, గడ్డమీదతాండ,కొరింతకుంట తాండ,చుక్కాపూర్ తదితర గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసారు. పడకల్ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,వార్డు సభ్యులు జోగు విజయకుమార్,జిల్లెల్ల సుహాసిని,లట్టుపల్లి వసంత,అబ్దుల్ వాజిద్,బరిగల రాధిక,బి. చంద్రయ్య,జెనిగే నరసింహ,చెవిటి విజయకుమార్,బుక్ కీపర్, గ్రామ మహిళలు,మహిళ సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నుండి జిహెచ్ఎంసిగా మారగానే

# మంచినీటి కష్టాలు మొదలు

**రావిరాల గ్రామంలో మంచినీటికి కటకట**
**రావిరాల గ్రామంలో కృష్ణ వాటర్ రాక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు**
**మంచినీరు రాక ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారులు నాయకులు**
**తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలి గ్రామ ప్రజలు**







**మహేశ్వరం,డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)** తుక్కుగూడ మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారగానే మంచినీటి కష్టాలు మొదలయ్యాయి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో రావిరాల గ్రామంలో గత కొన్ని రోజులుగా కృష్ణ వాటర్ రెగ్యులర్గా రాకపోవడం వల్ల రావిరాల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు, నాయకులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో గత కొద్ది రోజులుగా కృష్ణ వాటర్ రావడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్రాగడానికి నీరు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చలికాలంలోనే వాటర్ రాకపోతే వచ్చే ఎండాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కావడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుక్కుగూడ మున్సిపల్ గా ఉన్నప్పుడు వాటర్ కు ఇబ్బంది లేకుండా వచ్చాయని మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారగానే వాటర్ ఇబ్బంది మొదలైందని రాను రాను పరిస్థితి ఎలా ఉంటుందో అని గ్రామ ప్రజలు భయపడుతున్నారు. తక్షణమే కృష్ణ వాటర్ సమస్యను పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వెంటనే వాటర్ సమస్యను పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

## నాయకుడిగా కాకుండా సేవకుడిగా లష్కర్ గూడ గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

## లష్కర్ గూడా సర్పంచ్ గా అల్లె ఐలయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)** మూడవ విడత అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా లష్కర్ గూడ గ్రామపంచాయతీ నుండి సర్పంచిగా విజయదుందుభి మోగించిన అల్లే ఐలయ్య యాదవ్ సోమవారం లష్కర్ గూడా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీవాణి పాల్గొనగా ప్రత్యేక అధికారిగా విచ్చేసిన అబ్దుల్లాపూర్ మెట్టు మండల విద్యాధికారి నందిగామ జగదీశ్వర్, ఎంపీఓ మధుసూదనా చారి, సెక్రటరీ చేరాల శివప్రసాద్ సమక్షంలో సర్పంచ్ గా అల్లె అయిలయ్య యాదవ్, ఉప సర్పంచ్ కరిమల రాజు, వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాను నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. లష్కర్ గూడ గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రతి సమస్య తనకు తెలుసునని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా అభిమానులు శ్రేయోభిలాషులు బంధువులు స్నేహితులు నూతన పాలకవర్గానికి పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, భాస్కరాచారి విచ్చేసి నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఫర్నిచర్ దాత, కె.వి.కె కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ కడియాల సతీష్ కుమార్, వార్డు సభ్యులు సిద్ధగోని మధుసూదన్ గౌడ్, సుర్వి రజిత శ్రీకాంత్ గౌడ్, గుండె శివప్రసాద్, సిద్ధగొని యాదయ్య గౌడ్, గుండె కవిత సుధాకర్, గుండె లక్ష్మమ్మ పెద్ద జంగయ్య, మహమ్మద్ హుస్సేన్, నల్ల దివ్య జ్యోతి రాజు యాదవ్, మహమ్మద్ నజీమా అమిద్, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇండ్లు మంజూరు చేయాలి

### - వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బ్యాగరి వెంకటేష్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బ్యాగరి వెంకటేష్ గాంధీ విగ్రహం నుండి శివాలయం వరకు గతంలో ఉన్న చిన్నపాటి రోడ్డును మండల కేంద్రంలో ప్రజలు ఇబ్బందులకు గురి కావడంతో అధికారులు 24 పిట్ల రోడ్డు విస్తారణ కు అడ్డంగా ఉన్న కొన్ని ఇండ్లను అధికారులు తొలగించడంతో ఇండ్లు కోల్పోయిన స్థానికులకు వెంటనే గమనించి వీరికి అధికారులు ప్రాధాన్యత కల్పించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.



## మాదాయిపల్లి సర్పంచ్‌కు సన్మానం



**తలకొండపల్లి డిసెంబరు 29 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో తలకొండపల్లి మండలంలో మాదాయిపల్లి గ్రామ సర్పంచిగా గుల్ల సూధకర్ ఏకగ్రీవం కావడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షుడు నూకం వెంకటయ్య మాదాయిపల్లి సర్పంచ్‌ను సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూకం శ్రీరాములు,మల్లేష్,శ్రీరామ్,జంగయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పైలెట్ భరోసా..
**యాలాల్ డిసెంబర్ 29 రాయల్ జ్యోతి**
యాలాల మండలం గొరేపల్లి సర్పంచ్ లక్ష్మి అత్తమ్మ హన్మమ్మ అనారోగ్యానికి గురవగా పైలెట్ రోహిత్ రెడ్డి గారు ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శివప్ప తల్లి రత్నమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి శివప్ప కుటుంబాన్ని పరమార్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు రవీగౌడ్, శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లేశం, విక్రాంత్ తదితరులు ఉన్నారు.

## చౌడాపూర్ మండల కేంద్రంలో నులి పురుగుల నివారణ



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో గొర్రెలకు మరియు మేకలకు,పశువులకు నులి పురుగుల నివారణకు మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామ ప్రథమ పౌరుడు గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ మరియు వెటర్నరీ డాక్టర్ కృష్ణవేణి,గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి గోపాల్,ముదిరాజ్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సలీం,గ్రామ యూత్ ప్రెసిడెంట్ దండు నరేష్ ముదిరాజ్,బొర్రా శ్రీను,సన్నాసి బుచ్చయ్య,గురుకుంట మల్లయ్య,సైదుపల్లి అంజి,మందువాడ నరేష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పైలెట్ భరోసా..





**యాలాల్ డిసెంబర్ 29 రాయల్ జ్యోతి** యాలాల మండలం గొరేపల్లి సర్పంచ్ లక్ష్మి అత్తమ్మ హన్మమ్మ అనారోగ్యానికి గురవగా పైలెట్ రోహిత్ రెడ్డి గారు ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శివప్ప తల్లి రత్నమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి శివప్ప కుటుంబాన్ని పరమార్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు రవీగౌడ్, శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లేశం, విక్రాంత్ తదితరులు ఉన్నారు.

## మంచినీటి ట్యాంక్ ఎక్కిన యువకుడు

**-దూకి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్**

**-జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకులేదని ఆందోళన**

**-పెద్దేముల్ మండల కేంద్రంలో ఘటన**

**-ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు**





**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో ఓ యువకుడు తమ సమస్యను పట్టించుకోవడంలేదని ఎత్తైన మంచినీటి ట్యాంక్ పైకెక్కి హల్ చల్ చేశాడు. పెద్దేముల్ మండల కేంద్రంలో నివాసం ఉండే మోసిన్ అనే యువకుడు తన ఇంటికి వెళ్లే దారిని మూసివేసి తన రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని చెప్పారు. ఇట్టి విషయమై స్థానిక అధికారులు, జిల్లా కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం తనను భౌతికంగ మానసికంగా ఇబ్బందికి గురి చేసిందని చెప్పారు. తనకు న్యాయం జరగాలంటే ఆత్మహత్యమే సరైన మార్గమని అందుకే మంచినీటి ట్యాంకు పై దూకి చస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు స్థానికులు చెప్పారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఆ యువకుడిని సురక్షితంగా కిందికి దించారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం అవుతుందని ఆ యువకుడు పోలీసులతో మొరపెట్టుకున్నాడు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుపై విచారించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్

**-రూ 74 వేల జరిమానా విధించారు**

**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :_** తాండూరు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 48 మంది వాహనదారులకు తాండూరు మున్సిఫ్ కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నరేందర్ కేసును పరిశీలించిన అనంతరం రూ 74 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తాండూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాపనాలు నడిపిన 48 మందికి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇట్టి కేసును పరిశీలించిన న్యాయస్థానం పై విధంగా తీర్పు వెల్లడించినట్లు చెప్పారు. అలాగే ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన, అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలీసులు బిఆర్ఎస్ నాయకులను వేధిస్తున్నారు

**- ఎస్పీని కలిసిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**

**- కాంగ్రెస్ నాయకుల్లా వ్యవహరిస్తున్న పోలీసులకు భవిష్యత్తులో గుణపాఠం తప్పదు**

**- హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యేలు**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):** జిల్లాలో టిఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా ను వికారాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బృందం మంగళవారం కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పై జరుగుతున్న అక్రమ కేసుల అంశాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ ఎక్కడా తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామని, తప్పుగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మానాలని హెచ్చరించారు. వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, తగిన సమయంలో వాటిని బయటపెడతామని తెలిపారు. శివారెడ్డి పేట్ చెరువు కబ్జాకు గుర్యే ప్రమాదం ఉందని, త్వరలో అక్కడ పర్యటించి ఆధారాలతో నిజాలను వెలుగులోకి తీసుకువస్తామని అన్నారు. రాజకీయాల్లో స్నేహపూర్వక వాతావరణం కొనసాగాలని సూచించిన మెతుకు ఆనంద్, అతి చేస్తే రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, భవిష్యత్తులో వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కొంతమంది పోలీసులు కాంగ్రెస్ నాయకుల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, అలాంటి వారికి కూడా భవిష్యత్తులో తగిన గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు.

## సిరిగిరిపురం గ్రామానికి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

**-అధికారంలో ఉన్నప్పుడు సబితా ఇంద్రారెడ్డి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి**

**-సిరిగిరి పురం గ్రామానికి ఒక బిటి రోడ్డు నిర్మించిన పాపన పోలేదు**

**-సిరిగిరిపురం గ్రామాన్ని సింగపూర్ కాదు అభివృద్ధి చేస్తే చాలు**

**-సిరిగిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టా మల్లేష్**

**-మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్టా గణేష్**

**-సిరిగిరి పురం ఇంద్రమ్మ కమిటీ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్**



**మహేశ్వరం, డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి)**
సిరిగిరిపురం గ్రామానికి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అని సిరిగిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టా మల్లేష్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్టా గణేష్,సిరిగిరి పురం ఇంద్రమ్మ కమిటీ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం మండలం సిరిగిరి పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి గత 10 సంవత్సరాలగా సిరిగిరిపురం గ్రామానికి పెద్దగా అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ లేవు అంటూ ఎమ్మెల్యేగా మంత్రిగా పదవి బాధ్యతలు చేసిన ప్రస్తుతం మహేశ్వరం ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి హయంలో సిరిగిరిపురం గ్రామానికి ఒక బిటి రోడ్డు నిర్మించిన పాపనా పోలేదని పైగా గ్రామంలో కొన్ని కాలనీలలో సిసి రోడ్డు నిర్మించలేదని కేవలం రాజకీయ ప్రయోజనం కోసం గ్రామంలో కులాల మధ్యన విభేదాలు చూపించి గ్రామంలో ఉద్రేకతలకు ప్రయత్నం చేస్తుంది తప్ప గ్రామానికి ఆమె చేసిన అభివృద్ధి పనులు ఏమీ లేవు చేసిన అభివృద్ధి పనులు ఏమిటో చూపించాలని సిరిగిరిపురం గ్రామం కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో మహేశ్వరం మండలాన్ని సిరిగిరిపురం గ్రామాన్ని సింగపూర్ గా చేస్తానని చెప్పడం ఇది సిగ్గుచేటని ఇంకా అధికారంలో లేకున్నా మీరే అధికారంలో ఉన్నామని తప్పుడు వాగ్దానాలు చేస్తూ ప్రజలకు మభ్యపెడుతూ మోసం చేస్తుందని సబితా ఇంద్ర రెడ్డి తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సిరిగిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ చేశారు. ఇంకా కొంతమంది బిఆర్ఎస్ నాయకులమని భూ కబ్జాలు అక్రమ దందాలు మట్టి తవ్వకాలు చేస్తున్నారని సిరిగిరి పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టా మల్లేష్, మండల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్టా గణేష్, సిరిగిరి పురం ఇంద్రమ్మ కమిటీ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు, ఐ నరసింహ గౌడ్, కొమురయ్య, జి శీను, టి శ్రీనివాస్, పి శీను, టి నర్సింగ్. ఐ రాఘవేందర్. పి శ్యామ్, ఏ శీను, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విక్రయం పై అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా తీసుకున్న యూరియా విక్రయాలపై ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం సోమవారం యూరియా నిల్వలు, విక్రయ కేంద్రాలు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్ లతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో యూరియా అందుబాటులో ఉందని, యూరియాకు ఎలాంటి కొరతలేదన్నారు. జిల్లాలో ఎంత కావలసిన యూరియాను పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులు ఎక్కువగా జమ కాకుండా అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి యూరియా విక్రయాలను జరపాలని మంత్రి అధికారులకు సూచించారు. యూరియాను సులభంగా పొందేందుకు వీలుగా యూరియా బుకింగ్ యాప్ ను తీసుకురావడం జరిగిందని, యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి అధికారులు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం... అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా అన్ని ఏర్పాటు చేయాలన్నారు. రైతుల అందుబాటు కోసం యూరియా విక్రయ కేంద్రాలు ఉదయం 6 గంటలకు తెరిచి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సౌకర్యం కోసం విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా షామియాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒక్కో విక్రయ కేంద్రంలో అదనంగా కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, వ్యవసాయ అధికారి రాజరత్నం, ఉద్యానవన అధికారి సత్తార్, డిసీఓ నాగార్జున, వ్యవసాయ శాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు



## ధారూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ


**- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి**

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ధారూర్ సర్కిల్ పరిధిలోని ధారూర్, బంట్వారం, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, పెండింగ్ కేసులను ఆమె పరిశీలించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉంచకుండా దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. హెచ్. రఘు రాములు, బంట్వారం ఎస్ఐ పి. విమల, కోట్‌పల్లి ఎస్ఐ ఎం. శైలజ పాల్గొన్నారు.

# తాండూరు అభివృద్ధి పై గలమెత్తిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



## -శాశ్విత మంచినిటీ సౌకర్యం కోసం రూ 40కోట్ల నిధులు అవసరం
## -బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయండి
## -అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :–** తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పై గల మెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. 70 ఏళ్లకు పైన కాలంలో తాండూరు మున్సిపల్ ప్రజలకు మంచినీటి సరఫరా ఏర్పాటు చేయడం కోసం అమర్చిన పంపు మోటర్లు మరమ్మతులకు గురైనట్లు చెప్పారు. అదేవిధంగా తాండూరు పట్టణంలోని వివిధ కాలనీలకు ఏర్పాటుచేసిన పైపులైన్లు సైతం పూర్తిగా పాడైపోయాయని చెప్పారు. గత పది ఏళ్ల పాటు మంచినీటి సమస్యపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కాగ్నా రివర్ నుంచి పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం ఇరిగేషన్ శాఖ ద్వారా డిపిఆర్ సిద్ధం చేశామని దీనికిగాను సుమారు రూ 40 కోట్ల నిధులు అవసరమవుతాయని గుర్తు చేశారు. జిల్లాలోనే అత్యంత పెద్దదైన తాండూర్ మున్సిపాలిటీ ప్రజలకు శాశ్విత మంచినీటి సదుపాయం కల్పించడం ఎంతో అవసరమన్నారు. అదేవిదంగా ఎంతోమంది కార్మికులు ఉన్న ఈ ప్రాంతంలో సరైన వైద్య సేవలు అందించలేక పోవడంతో హైదరాబాద్ నగరానికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తాండూరులో కొనసాగుతున్న జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అత్యవసర సేవలు అందించడం కోసం ఐసీయూ యూనిట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే దశాబ్ద కాలానికి పైగా అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం తాండూరు కు బైపాస్ రోడ్డు మంజూరు చేసిందని చెప్పారు. దీంతో రోడ్డు నిర్మాణం దశలో ఉన్నప్పటికీ భూములు కోల్పోయిన రైతులకు ఇవ్వాల్సిన పరిహారం సొమ్ము కొంతమంది రైతులకు చెల్లించకపోవడంతో రోడ్డు పనుల నిర్మాణానికి జాప్యం జరిగిందని చెప్పారు. పువ్వులు కోల్పోయిన రైతుల పరిహారం చెల్లించడం కోసం రైతులు అడ్డుకోవడంతో రోడ్డు పనులు నిలిచిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని అసెంబ్లీ సమావేశంలో సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.